నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

ఉడిత్యాలలో విగ్రహ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే, ఎంపీ

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో హనుమాన్ దేవాలయంలో శనివారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో హాజరైయ్యారు. అనంతరం నవాబ్‌పేట మండలానికి బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరయ్యారు



సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టి లక్ష్మీ నారాయణ ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మళ్లీ శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి సమక్షంలో చేరారు.ఆయన గతంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు బీఆర్ఎస్ పార్టీ వర్ధిల్లాలని బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు.మళ్లీ సొంత గూటికి చేరడంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన వెంట జడ్చర్ల నరసింహ కూడా చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. హరి సింగ్ నాయక్ పలువురు ఉన్నారు.



ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ- బాలానగర్

ఎంపీ ఎన్నికల్లో వంశన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు.నవాబ్ పేట్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మహబూబ్ నగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధ్ రెడ్డి , ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి , యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి వచ్చే మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని శనివారం గౌరవనీయులు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సారథ్యంలో నవాబ్ పేట్ మండల కేంద్రంలో మండల ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ..రానున్న రోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన వారికి టికెట్ల కేటాయింపులు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. మండలంలోని ప్రతి నాయకుడు,కార్యకర్త ఈ నెల రోజులు కష్టపడి పనిచేసి మీ మండలం నుంచి అధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు..ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ. నియోజకవర్గంలో నా సొంత గ్రామం రంగారెడ్డిగూడ నుండి కల్లేపల్లి , ఈద్గాన్ పల్లి, రాజాపూర్ వరకు డబల్ రోడ్డు. దొండ్లపల్లి గ్రామం నుండి నవాబ్ పేట్ వరకు డబల్ రోడ్డు. మిడ్జిల్ మండలంలో కొత్తూరు నుంచి కొత్తపల్లి వరకు డబల్ రోడ్డు సాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. గడిచిన 3 నెలల్లోనే జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల కోసం 160 కోట్లు నిధులు తీసుకొచ్చానని అన్నారు.మండలంలోని హన్మసానిపల్లి గ్రామంలో పాఠశాలకు జి ఎస్ ఆర్ కార్యకలాపాల ద్వారా నా. స్నేహితునితో 7.50 లక్షలు పాఠశాల అభివృద్ధి కోసం ఇవ్వడం జరిగిందన్నారు. ఈరోజు జడ్చర్ల నియోజకవర్గం లో ప్రతి పాఠశాలకు ఏఈ లు, ఎంపీడీవో లు పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు టాయిలెట్స్ గాని, అదనపు తరగతి గదులు గాని నిర్మాణాల కోసం బడ్జెట్ అంచనా వేయడం జరుగుతుందన్నారు. నేను వంశన్న గారికి మన నియోజకవర్గ తరఫున 50 వేల మెజార్టీ ఇస్తానని మాట ఇచ్చానని అన్నారు. మీ నవాబ్ పేట్ మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పనిచేసి ఈ మండలం నుంచి 10వేల పైగా మెజార్టీ తగ్గకుండా ఇవ్వాలని కోరారు..

రేపటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు



నవతెలంగాణ జడ్చర్ల

అగ్నిమాపక వారోత్సవాల నినాదం అగ్ని నివారణ చర్యలు చేపడుదాం- దేశ సంపదను కాపాడుదామని ఇన్చార్జి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కే.శ్రీకాంత్ రెడ్డి ,జడ్చర్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆది రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 న ప్రారంభమై ఏప్రిల్ 20న ముగుస్తాయన్నారు. ఈవారోత్సవాల స్లోగన్ అగ్ని నివారణ చర్యలు చేపడదాం- దేశ సంపదను కాపాడుదాం అని పిలుపునిచ్చారు.ఏప్రిల్ 14న ప్రారంభం అయ్యే ఫైర్ వారో త్సవాలలో భాగంగా పోస్టర్స్ ,స్టిక్కర్స్,కరపత్రాలు మొదలైన మెటీరియల్స్ జడ్చర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి విడుదలచేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై అశోక్ కుమార్,ఇంచార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్ నాయక్, రవికుమార్, కాజా పాషా,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ లో పలువురికి పదవులు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏర్పుల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం పలువురికి పదవుల్లో నియామకం చేశారు. పట్టణ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శులుగా జి. చక్రధర్, రాకేష్ వడ్ల, కార్యదర్శిగా మహేష్ లను నియామకం చేశారు. వీరికి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏర్పుల నాగరాజు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు గాలికి

- ఎన్నికల వేల అందుబాటులో లేని అధికారులు
- తక్కువ సిబ్బంది... అందులో ఎన్నికల విధులు
- 8 నెలలుగా జరగని పనులు
- పెండింగ్‌లో పెడుతున్న రెవెన్యూ సమస్యలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో 70 కిపైగా ప్రభుత్వ కార్యాలయాలున్నాయి.74 మండలాలు, ఐదు ఎస్పీ, కలెక్టర్ కార్యాలయాలు ఉన్నాయి. 12 ఆర్డీఓ కార్యాలయాలు ఉన్నాయి. 1672 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. వీటి పరిధిలో సిబ్బంది పూర్తి స్థాయిలో ఉంటే ఎటువంటి సమస్య ఉండదు. కలెక్టర్, ఎస్పీ, రెవెన్యూ పంచాయితీరాజ్, అటవీశాఖ, విద్య, వైద్యం, భగీరథ, ఎలక్ట్రిసిటీ వంటి అతి కీలకమైన శాఖలలోనే సిబ్బంది తక్కువగా ఉన్నారు. ఈశాఖలో సిబ్బంది సరిగ్గా లేకుంటే పనులు కుంటు పడతాయి. ఒక్కో శాఖలో సగానికి పైగానే ఖాళీలు ఉన్నాయి. ఖాళీలు భర్తీ చేయకుండానే ఉన్న సిబ్బందితో అధికారులు కుస్తీ పడుతున్నారు. జిల్లాలో ఏ కార్యాలయానికి వెళ్లినా... ఖాళీ కుర్చీలే మనకు దర్శన మిస్తాయి. ముఖ్యంగా ప్రభుత్వ శాఖలలో 50 శాతం మాత్రమే అధికారులు ఉన్నారు. మిగితా వారిని భర్తీ చేయాల్సి ఉంది. తక్కువ సిబ్బందితో పనులు చేయడానికి ఉద్యోగులపై భారం పడుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో సొంత కార్యాలయ పనులతో పాటు ఎన్నికల నిర్వహణ బారం అధికంగా పడుతోంది. గతేడాది సెప్టెంబరు నుండి ఇప్పటి దాక ఎన్నికల హడావుడిలోనే అధికారులు ఉన్నారు. ఓటరు లిస్టుల తయారి, చేర్పులు, మార్పులు, క్లిష్టమైన పోలింగ్ బూతుల గుర్తింపు ఈవీఎంల పర్యవేక్షణ తదితర ఎన్నో పనులు నిర్వహిస్తారు. ఎన్నికల వారం రోజులు ఉండగానే పోలింగ్ కోసం పై అధికారుల శిక్షణతో పాటు ఎన్నికలు సజావుగా సాగడానికి అవగహన కల్పిస్తారు. దీంతో సిబ్బందిపై అధనపు భారం పడి సొంత శాఖలో పనులు పెండింగ్‌లో ఉంటాయి.

> ప్రభుత్వ కార్యాలయాల్లో సమస్యలు గాలికి వదలేస్తున్నారు.ఎన్నికల విధుల పేరుతో గత 8 నెలలుగా అధికారులు అందుబాటులో ఉండటం లేదు.తక్కువ సిబ్బందితో కార్యాలయ నిర్వహణను నెట్టుకొస్తున్న అధికారులకు వరస ఎన్నికలతో ప్రజా సమస్యలు పరిష్కారం చేయలేక పోతున్నామని చెబుతున్నారు. 2023 సెప్టెంబరు నుండి ఇప్పటి దాక ఎమ్మెల్యే ఎమ్మెల్సీ . ఎన్నికలు పూర్తి కాగా ఇప్పుడు ఎంపి ఎన్నికలు వచ్చి పడ్డాయి. ఈ ఎన్నికలు పూర్తి కాగానే స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ పడుతున్నది. మరో మూడు నెలల పాటు ఎన్నికల హడావుడిలో అధికారులు ఉండి ప్రజా సమస్యలు ఏమాత్రం పట్టించుకోరని పలు పార్టీలు ప్రజా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సిబ్బంది పూర్తి స్థాయిలో ఉంటే సమస్యలు పరిష్కారానికి కృషి జరుగుతందని వారంటున్నారు.



ఆందోళనలో లబ్ధిదారులు

జిల్లాలో లబ్ధిదారులు సమస్యలతో కార్యాలయాల చుట్టూ... తిరుగుతున్నారు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాలలో పెండింగు పనులు పేరుకున్నాయి. ఆదాయ, కులం,స్థానిక, లోకల్, రిజిస్ట్రీ డాక్యుమెంట్లు తయారీ వంటి అనేక సమస్యతో కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు. ముఖ్యంగా కోర్టులో ఇచ్చిన తీర్పులను సైతం అమలు చేయడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఖాళీలను వెంటనే బర్తీ చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని పలు పార్టీలు, ప్రజాసంఘాల వారు కోరుతున్నారు.





బీజేపీని ఓడిద్దాం.. లౌకికతత్వాన్ని కాపాడుకుందాం

- వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సు
- బీజేపీ మతతత్వ కార్పోరేటు విధానాలను ఓడించాలి
- సీపీఐ(ఎం),సీపీఐ,సీపీఐ న్యూడెమక్రసీ నాయకులు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

లౌకిక విధానాలకు గొడ్డలిపెట్టుగా మారిన బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. తెలంగాణ సాయుధపోరాట స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు భూపాల్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేష్, న్యూడెమక్రసీ నాయకులు రామచందర్‌లు పిలుపు నిచ్చారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో బీజేపీ మతతత్వ కార్పోరేటు విధానాలను ఓడించాలని కోరుతూ... జిల్లా సదస్సు నిర్వహించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలను నామ రూపాలు లేకుండా చేసి నియంతల పాలన కొనసాగించడానికి ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శలు చేశారు. ప్రతిపక్ష పార్టీలవి, నాయకుల బ్యాంకు ఖాతాలను సీజ్ చేసి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని వారు దుయ్య బట్టారు.ప్రతి పక్ష పార్టీల ఆర్థిక మూలాలు దెబ్బతీసి వాటిని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ భక్తి ముసుగులో చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేయడం వీరికే చెల్లిందన్నారు. ముఖ్యంగా కశ్మీర్‌కు ఉండే ప్రత్యేక ప్రతిపత్తి 370 ఆర్టీకల్ రద్దు చేసి మైనార్టీల మనోబావాలను దెబ్బతీశారని గుర్తు చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు వల్ల కాశ్మీర్‌కు వెల్లాలంటే సుప్రీంకోర్టు అనుమతులు పొందాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.మణిపూర్, నాగాలాండ్, రాజస్తాన్‌లో జరుగుతున్న హింసలకు ఆజ్యం పోస్తున్నారని విరుచుకపడ్డారు. మహిళలు, మైనార్టీలు, ఆదీవాసీలపై జరగుతున్న దాడులు మనుదర్మ శాస్త్ర అమలులో బాగమే అన్నారు. ఒకే జాతీ ఒకే బాష, ఒకే మతం ఉండాలంటూ.. బీజేపి వారు చేస్తున్న అరాచకాలు ప్రజాసామ్యానికి ప్రమాదకరంగా మారాయన్నారు. పూజలు, ఆచారాలు, మహిళల బట్టల విషయంలోనూ.. బీజేపి కలుగ చేసుకోవడం దారుణమన్నారు.దేశ స్వతంత్ర్య వీరుల చరిత్రలు మార్చి మత నాయకులు సావర్కర్, గోవల్కర్ వంటి వారి చరిత్రలను తీసుక రావడం దారుణమన్నారు. పార్లమెంటు ఎన్నికలలో దేశంలో ఉన్న అసమానతలపై కేంద్రాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. పేదల ఆదాయం తగ్గిస్తూ కోటీశ్వరులను శత కోటీశ్వరులుగా మార్చుతున్నారని వారన్నారు. ఓడ, విమానయానం రైల్వే, బిఎస్ఎన్ఎల్ ఖనిజ సంపద వంటి ప్రధాన రంగాలను ప్రయివేటుకు అప్పచెప్పి కార్పోరేటు శక్తులకు ఊడిగం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు రైతులు హక్కుల కోసం పోరాటాలు చేస్తే.. ఉద్యమాలను విచ్ఛన్నం చేస్తున్నారని విమర్శలు చేశారు. రైతుల కోసం కనీసం రుణమాఫీ చేయని కేంద్రం కార్పోరేటు శక్తుల అప్పులు రూ. 25 లక్షల కోట్లు మాఫీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. చాయా వాలా పేరుతో అధికారంలోకి వచ్చి పెత్తందారులకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజాసామ్య శక్తులను నిర్వీర్యం చేస్తున్న మత తత్వ శక్తులను ఓడించాలని వారు పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ ఓటమే లక్ష్యంగా ప్రతి ఒకరు కృషి చేయాలని వారు కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ. రాములు, జిల్లా నాయకులు కిల్లె గోపాల్, కురుమూర్తి, పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, మాస్‌లైన్ నాయకులు వెంకటేష్, కడియాల మోహన్, చంద్రకాంత్, భరత్, ప్రశాంత్, పి.సురేష్, డి.రాము.అల్వాల్ రెడ్డి,దేవాదానం, శంకర్ నాయక్,రాజ్ కుమార్, సాంబశివుడు,శ్రీనివాస్, ప్రశాంత్ దేవానంద్,భరత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



నవాబ్ పేట్ లో కరాటే బెల్ట్ ప్రదానం



నవతెలంగాణ- బాలానగర్

నవాబ్ పేట్ మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో మాస్టర్ శోటోఖాన్ కరాటే డో ఇండియావారి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు బహుమతుల ప్రదానం నిర్వహించారు. కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గౌరవ జడ్చర్ల ఎమ్మెల్యే జనం పల్లి అనిరుధ్‌రెడ్డి హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. .కార్యక్రమంలో పలువురు.యువకులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో వ్యవసాయ రంగం విధ్వంసం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఎన్.బాల మల్లేష్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గత పది ఏళ్ల మోడీ పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగ విధ్వంసం అయిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.బాల మల్లేష్ ధ్వజమెత్తారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(బికేయంయూ అనుబంధం)మహబూబ్ నగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా హాజరైన ఎన్.బాల మల్లేష్ మాట్లాడుతూ:- కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల జీవనం దుర్భరంగా మారిందని అన్నారు. వామపక్షాల పోరాటాల ఫలితంగా యూపీఏ ప్రభుత్వ హాయంలో తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల లేమితో నిర్వీర్యం అవుతున్నదని అన్నారు.ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం తెరసిందని ఆరోపించారు. దేశ సంపదను కొల్లగొట్టి దోచుకున్న కార్పొరేట్ హార్థిక నేరగాల దిగ్గజాలను వదిలిపెట్టి ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వ్యవసాయ కూలీల పని ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టడం హాస్యాస్పదం అని విమర్శించారు.రానున్న 18వ లోక్ సభ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని చిత్తూ చిత్తగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంగయ్య రామచంద్రయ్య, పెద్ద జంగయ్య,తోట లక్ష్మయ్య శ్రీనివాస్,రాజునీలకంఠం,హనుమంతు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే సమాజాన్ని విభజిస్తున్న బీజేపీ

- మాదిగల గ్రాండ్ ఫాదర్ రేవంత్
- కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మెంబర్ సంపత్ కుమార్
- పదేండ్ల లో విధ్వంస పాలన, నీచ రాజకీయాలు చేసింది మీరే
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశాన్ని 15లుగా పాలిస్తున్న బిజెపి పార్టీ అండ్ ప్రభుత్వం ఓట్ల కోసమే సమాజంలో కులాలు, మతాలు ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య విభజన తీసుకొస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ సంపత్ కుమార్ ఆరోపించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా లో వచ్చే సార్వత్రిక పార్లమెంటు ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఇన్చార్జి బాధ్యతలు నాకు అప్పగించిందని తెలిపారు. ఈరోజు మహబూబ్ నగర్ శాసనసభ నియోజకవర్గంలోని మండల మున్సిపాలిటీ బూత్ స్థాయి కమిటీల నాయకులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.ఈ ఒక్క నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీ చందర్ రెడ్డి కి భారీ మెజారిటీ వస్తాదని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. గత శాసనసభ ఎన్నికలలో ఎలాంటి ఆయుధం లేకుండానే నిరంకుశ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పై విజయం సాధించి రాష్ట్రాన్ని పాలిస్తున్నామని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లి భారీ మెజార్టీ ఓట్లు సాధిస్తామన్నారు. బిజెపి తరఫున పోటీ చేసిన డీకే అరుణమ్మ తాను రాజకీయ ప్రవేశం చేసి గుర్తింపు తెచ్చుకున్న మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీపై అవాకులు చివాకులు విసురుతూ విమర్శలు చేస్తున్న కొద్దికి తన యొక్క గుర్తింపు రోజురోజుకు ప్రజల్లో చితికి పోతుందని తెలిపారు. దేశంలోనే బిజెపి పార్టీపై వ్యతిరేకత ఉందని ఈ రాష్ట్రంలో ఒక్క సీటు కూడా రాదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు అన్యాయం జరిగిందని ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాట్లాడిన మందకృష్ణ మాదిగ విమర్శలను స్వాగతిస్తూ బీజేపీ నాయకుడిగా కాకుండా మాదిగల ఆత్మగౌరవం అభివృద్ధి కోసం మాట్లాడాలని ఆయన హితవు పలికారు. గత కాంగ్రెస్ పాలనలో ఏబిసిడి వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ వేసిన కమిటీ ఫైలు బిజెపి మంత్రి టేబుల్ పైన ఉన్న పది సంవత్సరాలలో బిల్లు తేలేకపోయిన అరుణమ్మ మా పైన విమర్శలను చేయడం సరైంది కాదన్నారు. శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మీద అభాండాలు వేయడం కేటిఆర్ కు తగదని , ముఖ్యమంత్రి గారు డిల్లీ పెద్దలకు 2500 కోట్ల రూపాయలు చెల్లించారని కేటిఆర్ ఏ ఆధారాలతో అన్నారని ఆయన ప్రశ్నించారు. అమెరికా నుంచి వచ్చినప్పుడు నీ ఆస్తులు ఎన్ని, ఇప్పుడు నీ ఆస్తులు ఎన్ని ఈ విషయం లో లైడిటెక్టివ్ కు సిద్ధమా అని కేటిఆర్ కు సవాల్ చేశారు. తన మీద పడ్డ బురదను కడగడానికి ఇతరుల మీద బురదజల్లే పని అవివేకమే అవుతుందని ఆయన హితవుపలికారు. ఫోన్ ట్యాపింగ్ అనే బూచిని చూపించి ఎంతమంది వ్యాపారస్తులను, ప్రశ్నించే ప్రజా సంఘాల నాయకులను, ఉద్యమ కారులను అణచివేత చేయడం కన్నా హేయమైన పని ఏమైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సందర్భంగా ఎన్ని వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర లో పోలీస్ అధికారుల ను వాడుకొని, ఎక్కడికెక్కడికి చేరవేశారో ఆ విషయంలో లైడిటెక్టర్ కు కేటిఆర్ వస్తే ప్రజలు హర్షిస్తారు అని ఆయన సవాల్ చేశారు.నిజాలు నిగ్గు తేల్చిన తర్వాత కేసిఆర్ కేటిఆర్ సహా బాధ్యు లందరిపైనా చర్యలు ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు. కేంద్రంలోని ఇడి, సిబిఐ పుణ్యమా అని కవిత అరెస్టుతో దేశవ్యాప్తంగా మీ కల్వకుంట్ల చరిత్ర వెలుగులోకి వచ్చింది అని ఆయన గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ సంబంధించి, సంబంధం లేని వ్యక్తుల మీద బురదజల్లే ప్రయత్నం ధర్మబద్ధమైన రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని, దొంగల పైన మాత్రమే అది కూడా ఆధారాలు ఉంటే తప్పకుండా చర్యలు ఉంటాయి అని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో,ఓబీసి కార్పొరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ సాయిబాబా, ఎన్ పి వెంకటేష్ , సిజె బెనహర్,మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, యన్ఎస్‌యుఐ అవేజ్, యన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి ముకుంద రమేష్, పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

- డీఆర్డీఓ అధికారి నర్సింహులు

నవ తెలంగాణ -హన్వాడ

మండల పరిధిలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ రాజు నాయక అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వర్క్‌షాప్‌కు డీఆర్‌డీఓ అధికారి నర్సింలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యశోదమ్మ ఎంపీ ఓ వెంకటరెడ్డి, ఏపీఓ ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com

నేటి నుండి అగ్నిమాపక వారోత్సవాలు.,

నవతెలంగాణ -ఆత్మకూరు

ఈనెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఈ సందర్భంగా శనివారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు కార్యక్రమం గురించి వివరించారు. అగ్నిభద్రతకు నిర్ధారించండి, దేశ అభివృద్ధికి సహకరించాలనే నినాదంతోఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ ,పోలీస్ సిబ్బంది,అగ్నిమాపక సిబ్బంది సంజీవరెడ్డి, కే నరసింహారెడ్డి ,వెంకట్ నరసింహయ్య ,గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రంలో పట్టణ శివారులోని కొత్తకోట రోడ్డు పై జంక్షన్ నందు శనివారం సాయంత్రం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు తగిన పత్రాలు ఉంచుకోవాలన్నారు. వాహన దారులు హెల్మెట్ ధరించాలని తగు సూచనలను ఎస్ఐ నరేందర్ వివరించారు.కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రోశన్న, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్.



నవతెలంగాణ- ఆత్మకూర్

ఉపాధి హామీ పథకంలో గత రెండు నెలల నుంచి కూలీలు పనులు చేస్తున్నప్పటికీ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ మండల అధ్యక్షులు శంకర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అమరచింత మండల పరిధిలోని కొంకనివాని పల్లె లో జరుగుతున్న ఉపాధి కూలీలతో వారు మాట్లాడారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నెలల తరబడి కష్టపడి పని చేసినప్పటికీ పెండింగ్ కూలీలు రాకపోవడంతో పథకం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు కూలీలకు పేస్లిప్పులు పంపిణీ చేయాలని. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ మంచినీటి వసతి కల్పించాలని. కూలీలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని. పనిచేసే ప్రదేశంలో రోజు ప్యాకెట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల రాజు నాయకులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఒక అవకాశం ఇవ్వండి

నవతెలంగాణ- పెబ్బేరు

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బి ఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఒక అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు తోమాలపల్లి కావలి వీరస్వామి ఒక ప్రకటన కోరారు. ఆయన మాట్లాడుతూ గత ఎంపీలు చేసిన ఏ అభివృద్ధి లేదు, ఓట్ల కోసం వంగి, వంగి దండాలు పెట్టింద్రు, నాగర్ కర్నూల్ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే.గెలిచిన ఎంపీలు ఢిల్లీలో సేదతీర్చుకున్నారు అని విమర్శించారు.

బస్సు నడపాలని ఆర్టీసీ డిఎం కు వినతి



నవతెలంగాణ వనపర్తి


వనపర్తి ఆర్టీసీ డిపో నుంచి పెబ్బేరు వయా గోపాల్ దిన్నె - వీపనగండ్ల - కొల్లాపూర్ వరకు ఆర్టీసీ బస్సును నడపాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ వనపర్తి డిఎం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ముమ్మడి పరమేశ్వర చారి మాట్లాడారు. వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెబ్బేరు వయా గోపాల్ దిన్నే - వీపనగండ్ల - కొల్లాపూర్ వరకు ఆర్టీసీ బస్సును నడపాలని కోరారు. ఇదే రూట్ లో గతంలో ఉదయం ఎనిమిది గంటలకు పెబ్బేరు వయా గోపాల్దిన్నె వీపనగండ్ల కొల్లాపూర్ కు వనపర్తి డిపో నుండి బస్సు నడుస్తున్నప్పుడు గోపాల్ దిన్నె గ్రామానికి వచ్చే బస్సు కు చదువుకోవడానికి విద్యార్థులు వీపనగండ్ల కు వెళ్లే వారన్నారు. ఈ మధ్యకాలంలో బస్సు రద్దు కావడంతో గోపాల్ దిన్నె గ్రామంలో ఉండే విద్యార్థులు ముసలివారు బస్సు సౌకర్యం లేక చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. కొందరు విద్యార్థులు అయితే బస్సు సౌకర్యం లేక చదువులు మానేశారన్నారు. దీని దృష్టిలో ఉంచుకొని ఇకనైనా వనపర్తి నుండి పెబ్బేరు గోపాల్ దీన్నే వీపనగండ్ల కొల్లాపూర్ వరకు బస్సు పునరుద్ధరించాలని ఆర్టిసి డిఎం కు విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భంగా డిఎం సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఈ రూట్లో బస్సు పునరుద్దారిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం టౌన్ అధ్యక్షులు. పి. వెంకటాచారి, డి. రాము, రమేష్ ఆచారి, ఆచారి, భాను ఆచారి, నవీన్ ఆచారి, మాధవాచారి, సత్యనారాయణచారి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బాల నాగయ్య

నవతెలంగాణ -వనపర్తి

భారత రాజ్యాంగ నిర్మాత భీమ్రావు అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. బాలనాగయ్య అన్నారు. లోక్ అదాలత్ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్. బాలనాగయ్య మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరునికి అనేక రకాలుగా ఉపయోగపడేలా భారత రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన అన్నారు. ప్రపంచ మేధావుల్లో అంబేద్కర్ అగ్రగన్యుడన్నారు. ఆయన జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి కృష్ణయ్య మాట్లాడుతూ లోక్ అదాలకు సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న పలు కార్యక్రమాలతో పాటు మహిళా చట్టాలపై ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నూర్జహాన్, ఉపాధ్యాయులు చెన్న పద్మ విద్యార్థులు లోక్ అదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి



నవతెలంగాణ- వనపర్తి

దేశంలో మహిళల పట్ల భద్రత కల్పించని, గౌరవం ఇవ్వని బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గద్దె దించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి మహిళా లోకానికి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఐద్వా జిల్లా కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు పెరిగాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గత పది ఏళ్లలో ప్రతి రాష్ట్రంలోనూ మహిళల అభ్యున్నతి, ఆర్థిక స్థితిగతుల మెరుగుదల కోసం కేంద్రం చేపట్టిన చర్యలు శూన్యమని ఆమె చెప్పారు. మణిపూర్లో బిజెపి అల్లరి మూకలు మహిళలపై లైంగిక దాడులకు పాల్పడడమే కాకుండా హత్యలకు పాల్పడడం ఘోరమైన తప్పిదమన్నారు. మణిపూర్ లో కొందరు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు మహిళలను అర్ధనగ్నంగా ఊరేగించి, అత్యాచారాలకు పాల్పడ్డ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. మహిళా పట్ల గౌరవం, చిన్న పెద్ద తేడా లేకుండా హింసలకు, లైంగిక దాడులకు పాల్పడడం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకే చెల్లుతుందన్నారు. అలాంటి బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత మహిళలపై ఎంతైనా ఉందని ఆమె పిలుపునిచ్చారు. మహిళల ఆర్థిక శక్తిని కోల్పోయేలా నిత్యావసరాల ధరలను పెంచుతూ పోతుందన్నారు. పెట్రోల్, డీజిల్ కిరోసిన్ ధరలను అమాంతం పెంచేసిందన్నారు. దేశ అభ్యున్నతికి మహిళా శక్తి కోసం ఎన్నో చేస్తున్నామని మాయ మాటలు చెబుతూ మళ్లీ అధికారం కోసం తాపత్రయ పడుతోందని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాబోయే ఎన్నికల్లో బిజెపిని ఓడించి తీరాలన్నారు. దేశం రాష్ట్రంలోని మహిళా రాజకీయ నాయకులతో పాటు మహిళా ఉద్యోగులు, సామాజిక కార్యకర్తలు, ప్రతి మహిళ ఆలోచించి బిజెపి ఓటమి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఉమా, సహాయ కార్యదర్శి సాయిలీల, నాయకులు కవిత, రాణి, చిట్టెమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సమ్మర్ సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు



నవతెలంగాణ వనపర్తి

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలకు వేసవికాలంలో ఏర్పాటు చేయాల్సిన అన్ని సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామ ఉపాధి పని ప్రదేశంలో శనివారం ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశంలోనే, గతంలో ఉన్న సౌకర్యాలను (సమ్మర్ అలవెన్స్, పనిముట్లకు డబ్బులు, రవాణా చార్జీలు, మంచినీళ్లకు డబ్బులు,) కల్పించాలని కోరారు. ఇప్పటికే పని చేసిన కూలీలకు పే స్లిప్పులు, కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. కరువు పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా రైతు పొలాల్లో ఏమాత్రం పనులు లేని ఈ సందర్భంలో ప్రతి ఉపాధి కూలీ మనిషికి వందరోజుల పని కల్పించాలన్నారు. లేదా ప్రతి జాబు కార్డుకు 200 రోజుల పని కల్పించాలని కోరారు. ధరలు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా 300 రూపాయల కూలీ డబ్బులు కాదు, కొలతలతో నిమిత్తం లేకుండా 600 రూపాయలకు కూలి పెంచాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలి కోసం, వందలాదిమంది కూలీలు పనులకు వెళుతున్న సందర్భంగా ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై పని భారం తీవ్రంగా పెరుగుతున్న సందర్భంలో తక్షణమే గతం మాదిరిగా మేట్ల వ్యవస్థను కొనసాగింపు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పెద్దగూడెం గ్రామ కూలీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి..



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు మాజీ ఎంపీటీసీ వల్లభ దాస్ అనిల్ కుమార్ గౌడ్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ వల్లభ దాస్ లావణ్య ,అనిల్ కుమార్ గౌడ్, బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి అరుణమ్మ, నాయకత్వంలో బిజెపి పార్టీలో శనివారం చేరారు.

భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్

-మహాత్మ జ్యోతిరావు పూలే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పచ్చిపాల సుబ్బయ్య



బిజినేపల్లి : చదువుకోడానికి బడికి వెళ్తే దూరంగా కూర్చోబెట్టారు... మంచినీళ్ల కోసం బావి దగ్గరికి వెళ్తే ముట్ట రాదన్నారు... ప్రయాణం కోసం బండెక్కితే మధ్యలో దించి అవమా నించారు... ఎన్నో ఎన్నో అవమానాలను భరించి భరించి అతని మనసు ఒక అగ్నిపర్వతంలా తయారైంది అయినా ఆ ఒడిదుడుకులన్నీ ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి తమ వంటి వారందరికో సమన్యాయం దక్కాలని శ్రమించిన భారత రాజ్యాంగం రూపశిల్పి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బీమాబాయి రాంజీ సక్పాల్ పుణ్య దంపతుల 14వ సంతానమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో అంబావాడి అనే గ్రామంలో 14 ఏప్రిల్ 1891 జన్మించాడు. అతని పూర్తి పేరు భీమారావు అంబా వాడికర్ అంబేద్కర్ పుట్టుక గురించి ఒక కథ చెప్తుంటారు. రాంజీ సక్పాల్ పినతండ్రి ఒక సాధువు నీకు ఒక కుమారుడు పుడతాడు అతడు ప్రపంచ ఖ్యాతి గడిస్తాడు అని ఆయన ఒకసారి రాంజీతో చెప్పాడు ఆ తర్వాత పుట్టాడు భీమరావు అంబావాడికర్ అంబేద్కర్ గా మారిన అంబా వాడేకర్ భీమ్రావు హై స్కూల్ విద్యార్థి ఉండగా ఒక బ్రాహ్మణ ఉపాధ్యాయుడు అతని చలాకీ మనస్తత్వం చూసి ముచ్చట పడేవాడు. ఆ ఉపాధ్యాయుడు వంశనామం అంబేద్కర్ భీమ్రావు మీద ఉన్న ప్రేమ అభిమానాలతో అంబా వాడికర్ అనే పేరును అంబేద్కర్ గా మార్చాడు. భీంరావు బొంబాయిలోని ఎల్ఫిన్ స్టోన్ హైస్కూల్లో మెట్రిక్యులేషన్ పాస్ అయ్యాడు. భీమ్రావు 17వ ఏటా రమాబాయితో అతని వివాహం జరిగింది బైకుల్లా మార్కెట్ లోని ఒక షెడ్డులో వారి వివాహం జరిగింది ఎల్ పి ఎల్ ఫిన్ స్టోన్ కాలేజీలో అంబేద్కర్ ఇంటర్మీడియట్ పరీక్ష ఉత్తీర్ణుడు అయినాడు 1912లో బిఏ డిగ్రీ సంపాదించాడు అంబేద్కర్ తండ్రి 1913లో మరణించాడు అప్పుడు అంబేద్కర్ బరోడా మహారాజు కొలువులో పనిచేస్తున్నాడు అతని జీవన పోరాటంలో తొలి అధ్యాయం ముగిసింది. రెండో అధ్యాయం భీమ్రావ్ అంబేద్కర్ను బరోడా మహారాజు అమెరికాకు పంపాడు అమెరికాలో అంబేద్కర్ కు ఒక నూతన జీవితం అనుభవంలోకి వచ్చింది. అక్కడ అస్పృశ్యత అనేది లేదు ఈ వాతావరణంలో తన మిత్రుడికి ఒక ఉత్తరం రాస్తూ ఆంగ్ల నాటక రచయిత అయిన షేక్స్పియర్ సూక్తులు ఉదాహరించాడు. మానవుడి జీవితంలో పైకి తీసుకపోయే అల ఒకటి వస్తుంది ఈ అవకాశాన్ని అతను ఉపయోగించుకుంటే ఆ అల అతని అదృష్ట తీరని కి చేరుస్తుంది అని ఆ సూక్తి లోని భావం అంబేద్కర్ ఎంతో వైదృశ్యం కనబడుతూ సిద్ధాంత వ్యాసాలు రాసి ఎమ్మే డిగ్రీ తో పాటు పీహెచ్డీ కూడా పొందాడు.

1917 ఆగస్టు 21న భారతదేశం తిరిగి వచ్చాడు .అంబేద్కర్ విద్య గడిచిన సంవత్సరాలకు విశేషం ఉంది స్వదేశంలో ఆయన ఇంగ్లీష్ పార్షియల్ భాషల అధ్యయనం చేసి అమెరికాలో ఉన్నప్పుడు రాజకీయ విజ్ఞాన నీతి శాస్త్రం మానవ పుట్టుక పురోత్తరాల సామాజిక ఆర్థిక శాస్త్రాలు అధ్యయనం చేశాడు.1920లో మరింత విద్య కోసం లండన్ బయలుదేరాడు. లండన్ లోని బ్రిటిష్ మ్యూజియంలో ఆయన అనేక పుస్తకాలను ఉదయం నుంచి రాత్రి వరకు చదివాడు 1922లో అంబేద్కర్రి బాస్టర్ పూర్తయిన తర్వాత భారతదేశానికి తిరిగి వచ్చాడు. అస్పృశ్యులు భరిస్తున్న అమాయక ప్రజలను కోసం సమాన హక్కుల కోసం మూక్ నాయక్ అనే పత్రికను ప్రారంభించాడు. కులతత్వం నుంచి పుట్టుక వచ్చినదే అస్పృశ్యత ఆకులతత్వాన్ని రూపుమాపే దాకా అస్పృశ్యత అంతమొందించే వరకు అంబేద్కర్ తన ప్రగాఢ విశ్వాసాన్ని పొందారు. రాజకీయ అధికారం తప్పనిసరి మనుషులకు ధర్మము ఉండవలసిందని ఆయన విశ్వసించారు. 1947 ఆగస్టు 15 నాడు భారతదేశం విదేశ పాలన నుంచి విముక్తి పొందింది. స్వతంత్ర భారతదేశంలో అంబేద్కర్ తొలి న్యాయ శాఖ మంత్రిగా నియామకానికి యావత్ భారతదేశం స్వాగతించింది. భారత రాజ్యాంగం రూపకల్పన కోసం 1947 ఆగస్టు 29న ఒక కమిటీని రూపొందించారు అంబేద్కర్ చైర్మన్ ఎంపిక చేశారు ఈ కమిటీలో శ్రీ టి టి కృష్ణమాచార్య స్వయంగా ఇలా చెప్పాడు. ఏడుగురు సభ్యులతో కమిటీని రూపొందించినప్పటికీ వారిలో ఒకరు రాజీనామా చేశారు ఆ స్థానంలో వేరొకరి నియమించిన జరిగింది. మరొక సభ్యుడు అనారోగ్యంతో మరణించారు అతని స్థానాన్ని వేరే బరువు రాలేదు. మరొక సభ్యుడు ప్రభుత్వ సంబంధమైన పనిలో తలమునకలుగా ఉన్నాడు. మరొక సభ్యులు అనారోగ్య సమస్యతో ఢిల్లీకి దూరంగా ఉన్నాడు ఫలితంగా దేశభక్తి తనకు ముఖ్యమని తెలుసు కొని అతను 1956 డిసెంబర్ 6న ఆయన తన అంతిమ శ్వాస విడిచారు ఈ మరణం తో యావత్ భారతదేశం శోకసముద్రంతో మునిగిపోయి లక్షలాదిమంది ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | ఏప్రిల్ 14, 2024 | www.navatelangana.com



ఏప్రిల్ 14 నుండి అగ్నిమాపక వారోత్సవాలు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని అగ్నిమాపక కేంద్రాలలో ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజులపాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూలు జిల్లా అగ్నిమాపక కేంద్ర ప్రధాన అధికారి కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్స్ అండ్ స్టిక్కర్స్‌ను జిల్లా ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్, అదనపుల ఆధ్వర్యంలో విడుదల చేసినట్లు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు. 2024లో జరిగే ఈ వారోత్సవాల మొత్తాన్ని ఎస్పీ, అదనపు ఎస్పీలు పర్యవేక్షిస్తారని తెలిపారు.

ఇద్దరికీ జైలు శిక్ష : ఎస్పీ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ, కల్వకుర్తి న్యాయమూర్తి అయిన కావ్య శనివారం జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందుకుగాను కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జైలు శిక్ష పడిన వారిలో గడ్డం శ్రీనివాసులు అనే వ్యక్తికి మూడు రోజులు, శివ ప్రసాద్ అనే వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ కల్వకుర్తి మెజిస్ట్రేట్ కావ్య తీర్పు చెప్పారు. అదే విధంగా జిల్లాలో ఉన్న ఆఫీసర్స్ అందరితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారికి జైలు శిక్ష పడే విధంగా చేస్తే, ఇంకొకసారి ఎవ్వరూ మద్యం సేవించి వాహనాలు నడపరని తెలిపారు. జిల్లాలో 2022 నుండి ఇప్పటివరకు మొత్తం 14 మందికి జైలు శిక్ష పడినట్లు తెలిపారు. (2022లో 8, 2023లో 4, 2024లో 2 మొత్తం 14 మంది) జిల్లాలోని ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని జిల్లా ఎస్పీ హెచ్చరిక జారీ చేస్తూ పేర్కొన్నారు.

నేడు ఉప్పునుంతలకు ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ రాక

నవతెలంగాణ - ఉప్పునుంతల



మండల బీఆర్‌ఎస్ ఎన్నికల సమావేశం ఆదివారం కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు మండల కేంద్రంలో నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ విచ్చేస్తున్నారు. కావున ఉప్పునుంతల మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ శ్రేణులు, బూత్ కమిటీ సభ్యులు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తు న్నామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు తెలిపారు.

డాక్టర్ అక్షిత రెడ్డికి ఎంబీబీఎస్ పట్టా

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలానికి చెందిన ఎ.శ్రీనివాసరెడ్డి, లత దంపతుల కుమార్తె ఎ.అక్షిత రెడ్డి శనివారం హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ నుండి ఎంబీబీఎస్ పట్టాను పొందారు. తండ్రి శ్రీనివాసరెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా వయోజన విద్య ప్రాజెక్ట్ అధికారిగా పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డి కూతురు ఉస్మానియాలో ఎంబీబీఎస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఎంబీబీఎస్ డాక్టరేట్ పట్టాను పొందారు. పలువురి మన్నలు పొందిన అక్షిత రెడ్డి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె తెలిపారు.

పాఠశాల అభివృద్ధికై కృషి చేస్తాం

- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు జి.ఎల్లమ్మ



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల పరిధిలోని మంచాలకట్టలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై తెలంగాణ గవర్నమెంట్ ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని శనివారం ఎంపీ యూపీఎస్ మంచాలకట్ట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఏర్పాటు చేశారు. 21మంది కమిటీ సభ్యులను ఎన్నుకొని కమిటీ అధ్యక్షురాలిగా గుడేమోని ఎల్లమ్మ కన్వీనర్‌గా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్‌రామచంద్రాయ్యను ఎన్నుకున్నారు. కమిటీ నియామకం అనంతరం అధ్యక్షురాలిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాఘవేంద్ర, జిల్లా మత్స్యశాఖ సహకార కమిటీ అధ్యక్షులు జి.డబ్బా గోవిందు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టం కురుమయ్య, జాగట్టి నిరంజన్, కావలి బాలు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెద్ద కురుమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, సుచరిత మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మాదిగలపై వివక్ష తగదు

- టీఎస్ ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు కొండల్ మాదిగ

నవ తెలంగాణ- అచ్చంపేట



రాష్ట్రంలో మాదిగలు దాదాపు నాలుగు లక్షల పైగా ఉన్నారు. మూడు లోక్‌సభ స్థానాలు ఎస్సీల కు రిజర్వుడు కేటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఒక్కటి కూడా ఇవ్వలేదని మాదిగల పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం వివక్షత చూపుతుందని టీఎస్ ఎంఆర్‌పీఎస్ అచ్చంపేట అధ్యక్షులు కొండల మాదిగ ఆరోపించారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 80శాతం మాదిగలు కాంగ్రెస్ కు ఓటేశారని గుర్తు చేశారు. మాదిగలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. మాదిగ సమాజం కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

- పదవులు కాదు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
- జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అహర్నిశలు కష్టపడి పనిచేసి పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఊరుకొండ మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో నవతెలంగాణతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పదవుల కోసం కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేయాలని తలసాని అనిల్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడే కార్యకర్తలకు అధిష్టానం అండదండలు మెండుగా ఉంటాయని ఆయన తెలిపారు. మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు పదవులు వాటంతట అవే వస్తాయని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

మరణించిన మహిళల కుటుంబాలను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ- కందనూలు



నాగర్‌కర్నూల్ జిల్లాలో శుక్రవారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులకు, అకాల వర్షాలకు జిల్లాలో ముగ్గురు మహిళలు మరణించడం బాధాకరమని, వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారికి తక్షణసాయంగా ఒక్కొక్కరికి రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో తాడూరు మండలం ఐతోలు గ్రామంలో ఇంటిదగ్గర కరెంట్ షాక్‌తో తస్లీమా బేగం, అలియా బేగం అకాల మరణించారన్నారు. కుటుంబంలో పెద్దదిక్కులను కోల్పోవడంతో ఆ కుటుంబంలో భర్త, పిల్లలు వీధిన పడ్డారన్నారు. అదేవిధంగా ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామంలో పిడుగుపాటుతో గుండాల శ్యామల మరణించారన్నారు. ఈ కుటుంబాలకు ప్రకృతి విపత్తుల సహాయ నిధి నుండి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, పిల్లలకు చదువులు ప్రభుత్వం ఇవ్వాలని మానవతా దృక్పథంతో ఆలోచించి తక్షణమే కుటుంబాలను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు ప్రభుత్వాన్ని కోరారు.

పులుపెక్కిన నిమ్మ ధర..!

- నిమ్మకాయ రూ.10
- చిరు వ్యాపారాలపై ప్రభావం

నవతెలంగాణ- కందనూలు

ఒక్క రూపాయి, రెండు రూపాయలకు దొరికే నిమ్మ కాయ పులుపెక్కి ధర ఏకంగా రూ.10కి ఎగబాకింది. వీటి ధర ఎన్నడూ లేనంతగా పెరిగి పోవడంతో తమ వ్యాపారాలపై పెను ప్రభావం పడిందని, వేసవిలో మాత్రమే అధికంగా సాగే మావ్యాపారం ఒక్కసారిగా పడిపోయిందని చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి ధరలు అమాంతం పెరిగాయి. మార్కెట్‌లో కేజీ పండ్ల ధర రూ.150 ఉంటే నిమ్మకాయల ధర రూ.250 పలుకుతోందని చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మార్చి మొదటి వారంలో కిలో నిమ్మ కాయలు రూ.50 ఉండగా ప్రస్తుతం 100కు చేరింది. రూపాయి, అర్ధ రూపాయికి లభించే చిన్న సైజు నిమ్మకాయ ఒకటి ప్రస్తుతం రూ.10కి విక్రయిస్తున్నారు. దీంతో నిమ్మ రసం, సోడా, లేమన్ టీ వంటివి విక్రయించేవారి వ్యాపారంపై ప్రభావం పడిందంటున్నారు. నిమ్మ ధరలు పెరగడంతో తాము ధరలు పెంచితే తమ వ్యాపారాలు కొనసాగడం లేదంటున్నారు. ఎండాకాలం కావడంతో నిమ్మ వినియోగం



ఎక్కువగా ఉండాల్సి ఉండగా ధరల పెరుగుదలతో వీటిని కొనేవారు తగ్గారని దీంతో తమ వ్యాపారం లేక అధిక ధరకు కొనుగోలు చేసిన నిమ్మ నిరుపయోగమై తాము నష్టపోతున్నామని నిమ్మ వ్యాపారులు వాపోతున్నారు. మార్కెట్‌లో దాదాపు అన్ని కూరగాయల ధరలు పెరిగాయి. కానీ ఊహించని దాని కంటే నిమ్మ ధరలు పెరగడంతో హోటళ్లు, రెస్టారెంట్‌లో నిమ్మకాయల ఊసే లేదు. కావాలని అడిగితే అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని కస్టమర్లు వాపోతు



న్నారు. తెలంగాణ వ్యాప్తంగా 50వేలకు పైగా నిమ్మతోటలు ఉన్నాయి. అయితే గతంలో సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో కొంత మంది రైతులు నిమ్మ తోటలను తొలగించి ఇతర పంటలు సాగు చేయడంతో దిగుబడి తగ్గడంతో పాటు. ఉన్న దాంట్లో గత అక్టోబర్ నుంచి ఈ ఏడాది జనవరిలో తెగుళ్ల సోకడంతో పాటు అధిక తేమతో చెట్లకు పూత రాలిపోవడంతో దిగుబడి పూర్తిగా తగ్గిందంటున్నారు.

నష్టపోతున్నాం..



నిమ్మకాయలు కేజీ రూ.250 తెస్తున్నాం. అయితే ధరను చూసి వినియోగదారులు కొనడం లేదు. గతంలో కేజీల కొద్దీ తీసుకుపోయే వారు ఇప్పుడు ఒకటో రెండో కొంటున్నారు. మిగిలినవి పారబోయాల్సి వస్తోంది. గిట్టుబాటు కాక. నష్టపోతున్నాం.

– అహ్మద్, నిమ్మకాయల వ్యాపారి

కొనాలంటే భయమేస్తుంది..

మార్కెట్లో గతంలో రూ.10 పెడితే పది వచ్చేవి. ఇప్పుడు చిన్న సైజుది ఒక్కటి వస్తోంది. నిమ్మకాయ కొనాలంటేనే భయమేస్తోంది. పెద్దదైతే రూ.10కు ఒకటి అమ్ముతున్నారు. దీంతో ఎంతో అవసరం. ఉంటే తప్పా కొనడం లేదు ఎప్పుడు ఇంత ధరలు లేవు.

– లక్ష్మి, గృహిణి

రాష్ట్రంలో దాదాపు 10వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు అంచనా. దిగుబడి తగ్గి డిమాండ్ పెరగడంతో ధరలు పెరిగాయంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 178.25 టన్నుల నిమ్మకాయల ఉత్పత్తి ఉన్నట్లు అధికారులు తెలిపారు. కాగా మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు నిమ్మకాయలు ఎగుమతి అయ్యేవని ఈసారి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాపారులు కర్నూల్, అనంతపురం, తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుతో రవాణా చార్జీలు కూడా పెరగడంతో తమకు ఏమీ మిగలడం లేదని హోల్‌సెల్ వ్యాపారులు వాపోతున్నారు.

ప్రజా వ్యతిరేక బీజేపీని గద్దె దించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

నవతెలంగాణ- కందనూలు

నిరంతరం ప్రజలను తప్పుతోవా పట్టిస్తూ ప్రజా వ్యతిరే క విధానాలు అవలంబిస్తున్న బీజేపీని గద్దె దించాలని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు కూడా పేద ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా ఆర్‌ఎస్‌ఎస్ మనువాద ఎజెండాను అమలు చేస్తూ దేశంలో కుల, మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతుంది. మణిపూర్ మారణ హోమంపై ఇప్పటివరకు స్పందించని నరేంద్ర మోడీ ప్రభుత్వ సంస్థలను నడపడానికి చేతకాక ప్రైవేటు వ్యక్తులైన అంబానీ, ఆదానీలకు ఒక్కొక్కటి గా అప్పచెప్పు, స్వాతంత్ర కాలం నుండి నేటి వరకు నిర్మించు కున్న ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ పాలన కు



దాసోహమైన నరేంద్ర మోడీ ఇప్పటికే దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ మూడోసారి కూడా అధికారంలోకి నేనే వస్తానని ప్రగల్భాలు పలుకుతూ ఆయనకు వ్యతిరేకంగా ఉన్న పార్టీలను, ఈడీ, సీబీఐ ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీ ల నాయకులపై దాడులు చేస్తూ ఆ దాడులకు గురైన వ్యక్తు లు బీజేపీలో చేరితే వారిపై దాడులు ఆపేసి చేరని వ్యక్తుల ను జైలుకు పంపుతున్న వాస్తవాలను మనం చూస్తూనే ఉన్నామన్నారు. ఎవరైనా ఎలక్షన్ టైంలో చేసిన అభివృద్ధి చెప్పుకొని ఓట్లు అడుగుతారు. కానీ నరేంద్ర మోడీ మాత్రం వ్యక్తిగత విషయాలైన కులం, మతాన్ని అడ్డుపెట్టుకొని దేవు ళ్ల పేరు చెబుతూ ఓట్లు అడగడం నేడు మనం చూస్తూనే ఉన్నాం. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే బీజేపీ నేతలు చెప్పటం చాలా విడ్డూరం, ఇలాంటి మతోన్మాద, ప్రజా వ్యతిరేక బీజేపీని తిరిగి అధికా రంలోకి రాకుండా ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రగతి శీల పార్టీలు ఏకమై మళ్ళీ నరేంద్ర మోడీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, కార్యదర్శి వర్గ బి.ఆంజనేయులు, ఆర్.శ్రీనివాస్, దేశనాయక్, ఆంజనేయులు, జిల్లా నాయకు లు మల్లేష్, శ్రీనివాస్, నరసింహ, శంకర్ నాయక్, ఈశ్వర్, శివవర్మ అశోక్, కాశన్న, ఏపీ మల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమమే

టీఎస్ యూటీఎఫ్ ప్రాధాన్యత

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీధర్ శర్మ

నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమానికై టీఎస్ యూటీఎఫ్ ఎల్లవేళలా కృషి చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.శ్రీధర్ శర్మ పునరుద్ఘాటించారు. టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం సీనియర్ నాయకులు సి.తిరుపతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది కాలంలో ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందనీ, టీఎస్ యూటీఎఫ్ పక్షాన ఎన్నో సదస్సులు సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేసి ఎన్నో సూచనలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమర్పించామన్నారు. 2014 సెప్టెంబర్ 24న హైదరాబాద్ రవీంద్రభారతిలో వేలాది మంది ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యాసదస్సు నిర్వహించి ఆనాటి విద్యాశాఖ మంత్రి, విద్యావేత్తల సమక్షంలో తెలంగాణలో విద్యావ్యవస్థ ఎలా ఉండాలో డాక్యుమెంట్ విడుదల చేశామన్నారు. తదనంతరం ఆ డాక్యుమెంట్‌లో ప్రస్తావించిన అంశాలే విద్యావేత్తల డిమాండ్లుగా మారి ప్రభుత్వం అమలుచేసే పరిస్థితి వచ్చిందని ఎన్నో గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో 2015 జనవరి, ఫిబ్రవరి నెలల్లో నాణ్యమైన శాస్త్రీయ విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆ హక్కు ప్రజలకు ఉన్నదనే పిలుపుతో 'ఊరి బడి బాగుకై కదలండి' అంటూ 9 జిల్లాలో విద్యాయాత్ర నిర్వహించామన్నారు. ఫలితంగా మన ఊరు-మన బడి వంటి స్కీంలు వచ్చాయని అవే కాకుండా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల ఫలితంగా ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన పదోన్నతులు, బదిలీల ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ వివిధ కోర్టు వివాదాల కారణంగా ఆగిపోయిందని, కనుక కొత్త ప్రభుత్వం వీటన్నిటిని పరిష్కరించి సంక్షోభాన్ని నివారించాలని ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ప్రాతినిధ్యం చేశామన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఎం.లక్ష్మయ్య, ఇ.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పాతతరం నాయకత్వం చేసిన పోరాటాలు త్యాగాల వలనే నేడు ఉపాధ్యాయుల సామాజిక హోదా మెరుగుపడిందని ఆ పోరాటాలను అంది పుచ్చుకుని ఉపాధ్యాయుల సంక్షేమం ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి మరింత పాటుపడాలన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎవరైనా సభ్యులు అకాల మరణం చెందితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి ఆదుకోవడానికి 'కుటుంబ సంక్షేమ నిధి' అనే పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అమలు పరుస్తున్నామని డిశంబర్ వరకు 15 మంది మరణిస్తే వారి కుటుంబాలకు ఒకరికి ఆరు లక్షల చొప్పున విరాళాలు సేకరించి అందజేశామన్నారు. ఇటువంటి పథకాన్ని ఎవరూ అమలు చేయలేదని ఈ విధంగా ఉపాధ్యాయుల సంక్షేమానికి టీఎస్ యూటీఎఫ్ పాటుపడుతుందన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, పూర్వ అధ్యక్షులు పి.వహీద్ ఖాన్, జిల్లా కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, ఎం.శ్రీనివాస్ వివిధ మండలాల నాయకులు కురుమయ్య, డి.శేషగిరి, కె.సునీల్ కుమార్ ఆర్.సత్యం, శివకుమార్, సింగోటం పాల్గొన్నారు.





గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు అందిద్దాం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవతెలంగాణ- వెల్దండ

గిరిజన ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రావిచెట్టుబావి తండాలో పర్యటించి శ్రీ సోమసాథ్, ముణసాద్ దేవాలయంలో తండావాసులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అలాగే మండలంలోని బండోనిపల్లి గ్రామంలో పర్యటించి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డినీ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ ఎవరికి ఏ ఆపద వచ్చిన ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. కల్వకుర్తి ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావిచెట్టుబావి తండావాసులు శ్రీను నాయక్, కిమ్యా నాయక్, శ్రీను నాయక్, అమ్మ్యా సద్గా, పంతుల, లక్ష్మణ్, రాజు, రాహుల్, బండోనిపల్లి మాజీ ఎంపీటీసీ శంకరయ్య, మోహన్ రెడ్డి, ఉపేందర్, నిరంజన్,అంజయ్య, రవిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



విజయవంతంగా మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వట్టెంలో సందడి కిష్టమ్మ-రాఘవరెడ్డి మెమోరిట్రస్టు, హైద్రాబాద్ యశోదా ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం వట్టెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8గంటలకే ప్రారంభమైన ఈ శిబిరంలో వట్టెంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ వ్యాధులకు సంబంధించిన ప్రత్యేక వైద్య నిపుణులతో చికిత్స తీసుకున్నారు. గుండె, ఎముకలు, గర్భాశయ, స్త్రీ, పిల్లల, గ్యాస్ట్రిక్ తదితర వైద్యనిపుణులు పర్యవేక్షణలో ఉచితంగా ఈసీజీ, టుడీఇకో, ఎముకల పరీక్ష, అబ్డామిన్ తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు సందడి





ప్రతాప్ రెడ్డి సోదరులు, సందడి దేవేందర్ రెడ్డిలు కిష్టమ్మ - రాఘవ రెడ్డి దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భం గా సందడి ప్రతాప్ రెడ్డి ప్రసంగిస్తూ గత దశాబ్ద కాలంగా విద్య, వైద్య సామాజిక సేవా కార్యక్రమాలతో ట్రస్టు నిస్వార్థ సేవ చేస్తుందని, వట్టెం అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. యశోదా ఆస్పత్రి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, వైద్య శిభిరం సమన్వయకర్త శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల ముంగిటనే తమ సేవలు ఉచితంగా అందజేస్తామన్నారు. ఎంఈఓ భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య మాట్లాడుతూ ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సందడి నరేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జక్‌పాల్ రెడ్డి, భాస్కరా చారి, ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఏకకాల చోరీలు..

- చెరుకూరులో 11 ఇండ్లలో చోరీ
- తాళాలు వేసిన ఇండ్లే లక్ష్యం

నవతెలంగాణ- వెల్దండ

మండలంలో ఏకకాలం దొంగల బీభత్సం మరో మారు కొన సాగింది. మండల పరిధిలోని చెరుకూరులో శుక్రవారం అర్ధరాత్రి ఏకకాలంలో తాళాలు వేసిన ఇండ్లె లక్ష్యంగా దొంగలు చోరీలకు పాల్పడ్డారు. గ్రామంలోని ఇంటి పైన డాబా మీద నిద్రించిన కొందరి ఇండ్లలో, ఇండ్లకు తాళాలు వేసి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లిన వారి ఇండ్లలో



భారీ మొత్తంలో నగదు, బంగారం చోరీ చేసినట్లు భదితుల ఫిర్యాదు మేరకు వెల్దండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటికి తాళం వేసి ఇంటి డాబా పై నిద్రిస్తున్న దొడ్ల అల్లజీ ఇట్లో రూ.25 నగదు, గొలి సుమిత్రమ్మ ఇంట్లో కొంత నగదు, బుర్ర రమేష్ కొంత బంగారం, లక్ష్మారెడ్డి ఇంట్లో కొంత నగదు, దశరథ రెడ్డి, నరేంద్రచారు, బుర్ర రమేష్, దేవయ్య, జంగయ్య తదితర మొత్తం 11 ఇండ్లలో చోరీలకు పాల్పడి నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించి క్లూస్ టీం సహాయంతో ఆధారాలను సేకరిం చారు. అలాగే మొబైల్ డంపు ద్వారా చోరీ జరిగిన ప్రదేశంలో నెట్ వర్క్ ఆధారాలను సేకరించారు. సంఘటన స్థలాన్ని సీఐ విష్ణు వర్ధన్ రెడ్డి, ఎస్ఐ రవిలు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు.



టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడుల్లో..

22 లీటర్ల లిక్కర్ పట్టివేత



మరికల్ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎగ్లాసపూర్ గ్రామానికి చెందిన బండారి బాలకృష్ణ వ్యక్తి అక్రమంగా మద్యం తీసుకు వెళ్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి మరికల్ శివారులో రూ. 12,500/-ల విలువ జేసే 22 లీటర్లు లిక్కర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళి మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న బండారి బాలకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మద్యం తరలింపు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన



ధన్వాద : మండలకేంద్రంలోని శ్రీసాయి సరస్వతి విద్యా మందిర్ (హై స్కూల్) కరస్పాండెంట్ మరాఠీ నారాయణ ఆధ్వర్యంలో ప్రతి శని వారం జరిగే కార్యక్రమాల్లో భాగంగా ఈ శని వారం కార్యక్రమానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగే ండ్ల వెంకటేష్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు విద్యతో పాటుగా సమాచార హక్కు చట్టం-2005 పరిచయం, ప్రాధాన్యత , ఆర్‌టీటీ వివరిస్తూ సెక్షన్ 6(1),4(4),2(జే)(2),6(2),6(3) గురుంచి సెక్షన్ 7(1),7(3),19(1),19(3)పై అక్కడున్న విద్యార్థులకు తగ్గట్టుగా బోర్డుపై సమాచారం కోసం దరఖాస్తు రాసే విధానం , వివిధ సెక్షన్ల పై వివరించారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్, స్టాఫ్ ఆయన్ని సన్మానించారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

- ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధర్ రెడ్డి



ఊట్కూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల బాగోగులు తెలుసుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం అని మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధర్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని మంచి మజీద్ ముందర ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సేవ చేయటమే తమ లక్ష్యమన్నారు. ఎంపీగా గెలిస్తే ఐదు సంవత్సరాలు ప్రజా సేవ చేస్తానన్నారు. గెలిస్తే ఉట్కూరు మండలానికి కొత్తగా తీసుకొని అభివృద్ధి చేయటమే తన కర్తవ్యంగా భావించి అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన కష్టం వల్లనే ఈ రోజు అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం 2027 వరకు పూర్తవుతుందని ఊట్కూర్ మండలానికి దాదాపు రూ.30 వేల ఎకరాలకు నీరందుతుందని పంట పొలాలు పచ్చగా ఉంటాయన్నారు. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీలో భాగంగా గొర్రెలు రాణి వారు డీడీ కట్టిన వారికి డబ్బులు తిరిగి రావడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం అన్యాయం చేసినా.. కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుక్షణం రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందన్నారు. మండలం నుంచి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి , మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి , కాంగ్రెస్ యువ నాయకులు కార్తీక్ రెడ్డి, నాగరాజ్ గౌడ్ , స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, ధనరాజ్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ , స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , ఎల్కోటి నారాయణరెడ్డి , జనార్ధన్ శ్రీనివాస్ రెడ్డి , లింగం జలాల్ , అర్పత్ , అజీమ్ , మక్తల్ మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ , పూల వెంకటేష్ , రవికుమార్ యాదవ్ , ఖుర్షీద్ , సాహెబ్ , బషీర్‌సాబ్ తో పాటు మండల, వివిధ గ్రా మాల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

మండల కేంద్రమైన ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి , వల్లంపల్లి మాజీ సర్పంచ్ తో పాటు వివిధ గ్రామాల నుంచి వివిధ పార్టీల గ్రామ నాయకులు , కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎంపీ అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



మరికల్ :మరికల్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికల్ పట్టణానికి చెందిన బోండాల మల్లేష్, ఉప సర్పంచి సీమ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, ప్రవీణ్ కుమార్ రెడ్డి, దండు ఎల్లప్ప, మడ్డి రాజు, కమల్, బోయ అంజి, కుమ్మరి రాజు, నరేందర్, మహేందర్, పట్నం సిద్ధు, తీలేరు కిషోర్, గడ్డె గూడెం నరేష్, జోగు శ్రీను, ఎల్.కురుమూర్తి, ఆనంద్, లక్ష్మణ్, కిష్టప్ప, బాలరాజ్‌లు చేరారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి



క్రిష్ణా : మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఎమ్మెల్యే రాంమ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కృష్ణ, మాగనూరు రెండు మండలాల సన్నాహక సమావేశం హిందూపూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాలులో క్రిష్ణా, మాగనూర్ మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొదటిగా మండల కేంద్రంలోని ఎన్నికల ప్రచార సందర్భంగా క్షీరలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఈ సందర్భంగా మాజీ మంత్రి , మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను ఎంపీ ఎన్నికల్లో వేయాలని సూచించారు, ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డిని కష్టపడి గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు కలిసిమెలిసి ప్రచారంలో ముందుకు సాగాలన్నారు. ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను చెప్పి ఏ ఒక్క గ్యారెంటీని ఇంతవరకు పూర్తిగా అమలుచేయలేదని, కృష్ణ మండలంలో రోడ్డు, రైల్వే వసతులు ఉన్నందున ఇక్కడ ప్రజలకు ఉద్యోగాలను సృష్టించుటకు పెద్ద ఎత్తున కంపెనీలను ఏర్పాటు చేయుటకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. బీఆర్ఎస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవర మల్లప్ప, జడ్పిటిసి అంజనమ్మ పాటిల్, వైస్ ఎంపీపీ ఈశ్వర పాటిల్, ఎంపిటిసి రామచందర్, అబ్దుల్ ఖాదర్, రెండు మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, శివరాజ్ పాటిల్, మోనేష్, మాజీ సర్పంచులు శివప్ప, రామకృష్ణదని, దేవేంద్రప్ప, జయలక్ష్మి తిప్పయ్య, బీఆర్ఎస్ నాయకులు అంబరీష్, శంకర్, మహాలింగ, తదితర కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొవ్వొత్తుల నివాళి

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో 1919 ఏప్రిల్ 13న బ్రిటిష్ వారి తూటాలకు బలైన భారత అమరవీరులకు శనివారం కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఆనాటి దుర్ఘటనను డిజిటల్ టీవీ, వీడియోల ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించి.. దేశాన్ని కాపాడండి

- సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్

నారాయణపేటటౌన్ : బీజేపీని ఓడించి భారతదేశాన్ని కాపాడాలని సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ పిలుపునిచ్చారు. శనివారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాలులో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశ సంపదను పార్శ్వతలకు అప్పజెప్పా ప్రజలపై భారాలు మోపుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తగు గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీ గెలిస్తే అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రూపు మాపి మన ధర్మ శాస్త్రాన్ని అసమానతలతో కూడుకున్న మన ధర్మ శాస్త్రాన్ని అమలులోకి తీసుకొస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాద విధానాలతో దేశ ప్రజలను చీల్చడం, విద్యలో కాషాయకరణ చెప్పించి పసి హృదయాలను కలుషితం చేయడంలో బీజేపీ చేస్తున్న దుశ్చర్యలను విమర్శించారు. యూనివర్సిటీలో ఇప్పటికే జ్యోతిష్య శాస్త్రాన్ని ప్రవేశ పెట్టారన్నారు. శాస్త్రీయ విధానాలకు బద్ధ వ్యతిరేకిగా ఉన్న బీజేపీని ఓడించడమే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తకు పిలుపునిచ్చారు. సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామా రెడ్డి, సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథ జిల్లా కార్యదర్శి బీ. రాము మాట్లాడారు. కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ దాని అనుబంధ పక్షాలను ఓడించాలని అన్నారు. ఈ సదస్సుకు సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం, సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథ జిల్లా నాయకులు కాశీనాథ్ అధ్యక్షత వహించగా సీపీ(ఐ)ఎం జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య గౌడ్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథ జిల్లా నాయకులు సలీంలు మాట్లాడారు. సీపీ(ఐ)ఎం జిల్లా నాయకులు బా లప్ప, శివ



కుమార్, కాశప్ప దస్తప్ప, ప్రజానాట్యమండలి కళా కారులు హనుమంతు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చుక్కగోవిందు, వడ్డే సత్తెప్ప200మందివామపక్షపార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

నారాయణపేటటౌన్ : నారాయణపేట మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ భట్టడ్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ హరినారాయణ భట్టడ్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త పెత్తనంను జీర్ణించుకోలేకే తను కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో కౌన్సిలర్లు ఆమోదం తెలుపకున్నా కోరం లేకున్నా కౌన్సిలర్ల ఇంటికి వాహనాలను పంపించి బడ్జెట్ తీర్మానం పై సంతకాలు చేయించారని ఆవేదన చెంది బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్



పార్టీలో చేరినట్లు తెలిపారు. తన వార్డులో అభివృద్ధి పనులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



మున్సిపల్ కౌన్సిలర్ సరితా సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు వినోద్, మారుతి, యువ నాయకులు పోలెపల్లి అరుణ్, గొల్ల రవి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. సింగారం గ్రామ మాజీ సర్పంచ్ కొంకల్ జయంతి శ్రీనివాస్ రెడ్డి, సిద్రామయ్యతోపాటు నూరు మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికల్ మండల కేంద్రానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 100మందికి పైగా ఎమ్మెల్యే పర్ణికరెడ్డి, కుంభం శివ కుమార్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ స్థానిక ఎమ్మెల్యే, కుంభం శివకుమార్ రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.



హామీలను విస్మరించిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్

మరికల్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చలేదని బీఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. శనివారం మరికల్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీగా గెలిపించాలని కోరారు. అనంతరం పాలమూరు పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నెం శ్రీనివాసరెడ్డిని శాలువాతో ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య, లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ ఆర్ రెడ్డి , బీ ఆర్ఎస్ మరికల్ మండల అధ్య క్షులు లంబడి తిరుపతయ్య, కృష్ణారెడ్డి, మక్తల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరసిం హగౌడ్, మురళీధర్ రెడ్డి, ఎంపీటీసీ మాధవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1,90,000 నగదు పట్టివేత



మరికల్ : పోలీసుల వాహనాల తనిఖీలో భాగంగా శనివారం మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాల్కోట చెక్ పోస్ట్ వద్ద యద్గిరికి చెందిన ఇద్దరు వ్యక్తుల వద్ద 1 ఎండీ ఉమర్, 2) సయ్యద్ అహ్మద్ లతో మొత్తం రూ.1,90,000 పట్టుకొని గ్రీవెస్ కమిటీకి పంపించినట్లు ఎస్ఐ మురళి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు అక్రమంగా మద్యం, తదితర విలువైన వస్తువులు రూ.50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లరాదని సూచించారు. ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. లేనిచో వాటిని సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించనున్నట్లు తెలిపారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నారాయణపేటటౌన్: తెలంగాణ రాష్ట్ర విద్యుత్ స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం (14వ తేదీ) నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎన్. లింగయ్య శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి డాక్ యార్డ్ లో ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అశువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబంది స్మారకర్థం ఏప్రిల్ 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఒక చిన్న నిప్పురవ్వను మనం ఆలస్యం చేసిన అది మనకు అతి ఘోరమైన నష్టం కలిగించవచ్చు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చునని పేర్కొన్నారు. అగ్ని నివారణ చర్యలు చేపడదాం దేశ సంపదను కాపాడుదామని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఓ మల్లికార్జున్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

జల సంరక్షణ ప్రాథమిక కర్తవ్యం : ఏఎంఓ



కోస్గి : ప్రస్తుత వేసవిలో నీటి వనరులను మితంగా వాడు కోని, భూగర్భ జలవనరుల పెంపకానికి ప్రతీ ఇంటికో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, జల సంరక్షణ ప్రాథమిక కర్తవ్యం అని ఏ ఎం ఓ విద్యాసాగర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వాక్ ఫర్ వాటర్ సంస్థ(స్వచ్ఛంద) సౌజన్యంతో జల సంరక్షణ ర్యాలీని శివాజీ చౌరస్తా వరకు చేపట్టారు. ఈ సంద ర్భంగా వాక్ ఫర్ వాటర్ స్వచ్ఛంద సంస్థ వాలంటీర్ వీర మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ తరాలకు జ్ఞానం అందించే వారధి వంటి వారనీ నీటి ని లభ్యత ,ప్రాముఖ్యతను, సంరక్షణ విధానం తెలుసుకొని నీటి విలువను అవగాహన చేసుకుని కుటుంబ సభ్యులకు, చుట్టుపక్కల వాళ్లకు, స్నేహితులకు తెలియజేయాలని కోరారు. నీరు చాలా విలువైనదని సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం బెంగళూరు రాష్ట్రంలోని పరిస్థి తిని గుర్తు చేశారు. ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు సామూహికంగా వాక్ఫర్‌వాటర్ సంస్థ అందించిన జల సంరక్షణ ప్రతిజ్ఞను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యా సాగర్ సామూహికంగా అందరిచే చేయి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రీనివాసులు , మండల నోడల్ అధికారి శంకర్ నాయక్, స్థానిక ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు కృష్ణ గౌడ్ రామకృష్ణారెడ్డి, సీఆర్పీలు దస్తయ్య, పద్మ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యా ర్థులు, యువకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ దోపిడీ

- ప్రభుత్వ సంపద లూటీ
- ఒండ్రు మట్టి , ఎర్రమట్టి మాఫియాకు ఎమ్మెల్యే అండ
- అధికార పార్టీ కనుసన్నల్లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు
- మట్టి, ఇసుక, మాఫియాను అరికట్టకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



ధన్వాడ : నారాయణపేట జిల్లాలో ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ పార్టీ దోపిడీ చేస్తున్నదని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువును సందర్శించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇసుక, ఎర్ర మట్టి, ఒండ్రు మట్టి మాఫియాకు అధికార పార్టీ ఎమ్మెల్యే అండ గా ఉండీ ప్రభుత్వ సంపదను లూటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రభుత్వ సంపదను అడ్డంగా దోచుకో వడం కాంగ్రెస్ పార్టీ ఏడో గ్యారంటీ అని విమర్శించారు. రైతులు, నీటి పేరుతో ఒండ్రు మట్టిని అక్రమంగా తరలిస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారన్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మాత్రం కమీషన్లలో మునిగి, కనీస పర్యవేక్షణ లేకుండా అధికార పార్టీ నాయ కులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల పేరు చెప్పి దోపిడీ చేస్తే పేట ప్రజల తిరగబడి కాంగ్రెస్ పార్టీని తరిమికొడతారని హెచ్చరించారు. తక్షణమే ఈ మాఫి యాను అరికట్టకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు రవి యాదవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి పొన్నం ప్రభాకర్, అతని కుటుంబ సభ్యులు శనివారం సీఎం నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈనెల 24వ తేదీన మం త్రి పొన్నం ప్రభాకర్ సోదరుడు కుమారుడు రాజీవ్ చంద్రవివాహానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రికి పెళ్లి పత్రికను అందజేశారు. కార్యక్రమంలో పొన్నం అశోక్, పొన్నం రవి చంద్ర, శ్రీదర్‌గౌడ్, హరిచరణ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ప్రేమ దాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.



మిట్టకోడూరు సమావేశాన్ని విజయవంతం చేయండి

- పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ

నవతెలంగాణ-పరిగి

మిట్ట కోడూరులో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయండని కాంగ్రెస్ పరిగి పట్టణాధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ అన్నారు. శనివారం పరిగి పట్టణ కేంద్రంలోని టీఆర్ఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో పరిగి పట్టణాధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పరిగి మండలాధ్యక్షుడు పరశు రాంరెడ్డి మాట్లాడుతూ..ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి రాకంచెర్ల నుండి పరిగి మీదుగా మిట్ట కోడూ రు వరకు బైక్ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. పరిగిలో 12 గంటల కు అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొంటారని అన్నారు. అనంతరం మిట్ట కోడూరులో జరిగే సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు హాజరై కార్యక్రమా న్ని విజ యవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కావలి సత్య నారాయణ, కౌన్సిలర్లు శ్రీనివాస్, మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అష్రఫ్, పాలాది శ్రీనివాస్, గోపాల్, మాణిక్యం తదితరులున్నారు

ఘనంగా టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో శనివారం జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా చేసు కుని హక్కులు, బాధ్యతలు రెండు నేత్రా లుగా రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం రాజీలేని పోరాటం చేస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ అన్నారు. 10 సంవత్సరాల కాలంలో సమస్యల పరి ష్కారం కోసం స్వతంత్ర పోరా టాలు, కలిసి వచ్చే సంఘాలతో ఐక్య పోరా టాలు చేసి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందన్నారు. ఈ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు పదోన్న తులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌తో సంబంధం లేకుండానే పదోన్న తులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తిప్పన్న, ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు చక్రధర్, హుస్సేన్, రవికుమార్, చిరంజీవి నాయుడు, జయచంద్ర కుమార్, బీచుపల్లి, మోహన్ కుమార్, సుదర్శన్, రాజేష్, శ్రీధర్, చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నడిగడ్డ జలదీక్ష



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నడిగడ్డలో తాగు నీటి సమస్య పరిష్కారానికి ఈ నెల 15న జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో నడిగడ్డ జల దీక్ష పేరుతో దీక్ష చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. తన ఆధ్వర్యంలో నిర్వహించు జలదీక్ష కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు హాజరు కానున్నట్లు తెలిపారు. నడిగడ్డ జలదిక్ష కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నడి గడ్డ ప్రజలు భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాగిరెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన బీఎస్పీ నాయకులు



మదనాపురం : మదనపురం మండలం తిర్మలాయలపల్లె గ్రామానికి చెందిన బోయిని చిన్న కురుమన్న, బురాన్ శనివారం బీజేపీలో చేరారు. దేవరకద్ర నియోజకవర్గ బీఎస్పీ పార్టీలో కీలకంగా పని చేసిన వీరు నియోజ కవర్గ కార్యదర్శిగా, మండల అధ్యక్షులుగా ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర నాయకులు డోకుర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి అధ్వర్యంలో బీజేపీలోకి చేరిన వారికి జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీకే అరుణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు చింతకాయల రాములు, తిర్మలాయపల్లె కొండన్న, పలువురు నాయకులు చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మదనపురం మండల అధ్యక్షులు వంగూరు రామకృష్ణ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్లి రాజశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

- తోకల రవి,మహేందర్ నాయుడు





మదనాపురం : అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం అని, ప్రజా సంక్షేమం కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని మండల కాంగ్రెస్ నాయకులు, వార్డ్ సభ్యులు తోకలరవి, యువజన నాయకులు మహేందర్ నాయుడు తెలిపారు. శని వారం విలేఖరులతో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అంబేద్కర్ ఎన్నో రకాలుగా కష్టాలు పడి రాజ్యా ంగాన్ని రూపొం దించారని వెల్లడించారు. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన ఆయన భారతదేశ చరిత్రలో చిరస్మరణీయులుగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల ప్రజలకు అంబేద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు.

పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి..

సిమెంట్ బస్తాల విరాళం

నవ తెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని పెద్దా పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవత ఆలయ నిర్మాణానికి ఆమనగల్లు పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ షాపు నిర్వాహకులు రాము 20 సిమెంట్ బస్తాలు విరాళంగా శనివారం అందజేశారు. ఆలయ నిర్మాణానికి తమవంతు కృషి చేయాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

దేశభక్తిపై మాట్లాడే అర్హత బీజేపీకి లేదు : సీపీ(ఐ)ఎం

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గత పది సంవత్సరాల బీజేపీ పాలన అధ్యంతం పెట్టుబడిదారి, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉండి పేదలు, కార్మిక వర్గాన్ని అదొగతి పాలుజేసిందని ,అటువంటి బీజేపీకి దేశభక్తిపై మాట్లాడే కనీస అర్హత లేదని సీపీ(ఐ)ఎం రాష్ట్ర నాయకులు ఎంపీ. రమణ విమ ర్శించారు. శనివారం స్థానిక టీఎన్‌జీఓ భవనంలో వామ పక్ష పార్టీల నాయకులు ఉప్పేర్ నర్సింహా, ఉప్పేర్ కృష్ణల సభాధ్యక్షతన జరిగిన జిల్లా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మతోన్మాద ప్రజా వ్యతిరేక నిరంకుశ పోకడలు అనుసరిస్తూ రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించిన బీజేపీకి దేశభక్తిపై మాట్లాడే కనీస అర్హత లేద న్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకుండా సరిహద్దులో మద్దతు ధర కోసం పోరాడుతున్న రైతులపై కాల్పులు జరిపిన చరిత్ర బీజేపీకి ఉందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి ప్రజలకు ఉపాధి లేకుండా చేసి వారి జీవన ప్రమాణాలు తగ్గుదలకు కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం జాతీయ ఆదాయం లెక్కించి ప్రజలను మోసం చేస్తున్నదని, తలసరి ఆదాయం ఎంతో దేశ ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. వైద్యంపై 5శాతం ఉన్న జీఎస్టీని 12శాతానికి పెంచి పేదలకు వైద్యాన్ని దూరం చేసిన బీజేపీ దేశభక్తిపై మాట్లాడటం శోచనీయమని అన్నారు. ప్రభుత్వ ఆసు పత్రులను బలోపేతం చేయకుండా వైద్య రంగాన్ని ప్రైవేటు పరం చేసి ప్రజల ప్రయోజనాలు తుంగలో తొక్కరాని అన్నారు. దేశంలో బీజేపీ పాలనలో పేదరికం, నిరుద్యోగం దళితులు,మైనార్టీలపై దాడులు పెరిగాయని విమ ర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తున్న దని , విద్య వైద్య రంగాలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రశ్నించే మేధావులు అభ్యుదయవాదులను చెరసాలలో బంధించి బావ ప్రకటన స్వేచ్ఛను అణచివేస్తున్నదని విమర్శించారు. విద్యారంగాన్ని కాషాయికరించి చరిత్రను వక్రీకరించి వాస్తవాలు మరుగున పడేస్తున్నదని అన్నారు. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసి పేదలపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్ధ రాజ్యాంగ బద్దసంస్థలను దుర్వినియోగం చేస్తూ వాటి మనుగడను ప్రశ్నార్ధకం చేసిన బీజేపీ ఏ విధంగా దేశ ప్రయోజనాలను కాపాడుతుందని



ప్రశ్నించారు. రాజ్యాంగ విరుద్ధ కార్యకలాపాలకు పాల్ప డుతూ ప్రశ్నించే శక్తులను దేశ ద్రోహులుగా చిత్రిక రిస్తున్నారని విమర్శించారు. బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రజలు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం , సీపీఐ జిల్లా కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, బీ. ఆంజనేయులు, నాయకులు జీ. రాజు, ఖాసీం , నాగార్జున , ఎల్లప్ప , సవరన్న , మల్లేష్ , మస్తాన్ , శేషన్న , ఆశన్న, రామకృష్ణ , కళ్యాణ్, ప్రకాష్, జగదీశ్వరి , ఉరుకుందు , పాషా , లక్ష్మన్న, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ-కందనూలు/ నాగర్‌కర్నూల్ రూరల్

మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా, సమతా సైనిక్ దళ్ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖలు సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సర్వస్వం త్యాగం చేసిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బోధితత్వ బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని సమాజసేవలో భాగంగా, (పే బ్యాక్ టు ద సొసైటీ) వేసవిలో గర్భిణులు, చిన్నపిల్లలు, వివిధ రకములైన శస్త్ర చికిత్సలకు రక్తనిధుల కొరత ఉన్నందున రక్తదాన





శిబిరం నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. ఇట్టి శిబిరంలో 70 యూనిట్లు రక్తం సేకరించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.సుధాకర్ లాల్ ప్రారంభించి మాట్లాడుతూ ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నిర్వాహకులను అభినం దించారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు అందిం చారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కూన గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి తగిలి వెంకటపతి, గౌరవ అధ్యక్షులు గుడిపాటి ప్రభాకర్ , కోశాధికారి కేత మల్ల కోటేశ్వర్ సమతా సైనిక జిల్లా బాధ్యులు సామ రమేష్ పిఇటి నాయకులు ఈశ్వర్, కృష్ణయ్య, సింగోటం, నరసింహ, బాలరాజు, జేఎల్ రాములు, రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ రాములుగారు, ఫార్మసిస్ట్ కృష్ణ, జక్క భీమయ్య, శివకుమార్, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలి

- కరస్పాండెంట్ సామల బాలరాజు

నవతెలంగాణ - ఊరుకొండ

విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలని వేంకట బాల్ రామయ్య పాఠశాల కరస్పాండెంట్ సామల బాల రాజు అన్నారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠ శాలలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా ర్థులకు వేసవి కాలంలో సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రలేఖనం, పాటలు, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువల, నాటకాలు వంటి పలు రంగాలలో మెరుగు పరిచేటందుకు శిక్షణ ఇవ్వనున్నారని పేర్కొన్నారు. ఊరుకొండ మండల కేంద్రంలోని విద్యార్థులంతా ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని పాఠశాల



కరస్పాండెంట్ శ్రీ సామల బాలరాజు విద్యార్థులను కోరారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగా లలో ప్రావీణ్యం సాధించి జీవితంలో ఎదగాలని పాఠ శాల చైర్మన్ సామల తిరుపతయ్య సూచించారు. సమ్మర్ క్యాంపు ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు ఉంటుందని వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తంగాచెన్, ఉపాధ్యాయ బృందం, పాఠ శాల విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి

- పార్లమెంట్ ఇన్‌చార్జి మంగి విజయ్ , ప్రత్యేక ఆహ్వానితులు కొత్తపల్లి కుమార్

నవతెలంగాణ- తాడూర్

మాదిగల అస్తిరత్వాన్ని కాపాడుకోవాలని పార్లమెంట్ ఇన్చార్జి మంగి విజయ్ , ప్రత్యేక ఆహ్వానితులు కొత్తపల్లి కుమార్ అన్నారు. శనివారం మాదిగ రాజకీయ వేదిక ఆధ్వర్యంలో తాడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మాదిగల ఆత్మ గౌరవంను కాపాడుకోవాలని పార్టీలను పక్కనపెట్టి మన మాదిగ ముద్దుబిడ్డ మన ప్రాంత నివాసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ మాదిగలను విస్మరిం చిం దన్నారు. మూడు రిజర్వేషన్ పార్లమెంటు నియోజక వర్గాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని, భవిష్యత్‌లో మాదిగల రాజకీయ భవిష్యత్ లేకుండా పోతుందని, మేధావి అయినా మన కోసం తన ఏడు సంవత్సరాల పదవిని వదిలేసి వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలి పించాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో మా దిగ రాజకీయ ఐక్యవేదిక జిల్లా సలహాదారులు ఐతో లక్ష్మ య్య, కొమ్ము పరశురాములు, బాల వెంకటయ్య , గడ్డం మాసన్న , ఎంపీటీసీ లక్ష్మయ్య , ఎంపీటీసీ కరు ణాకర్,రాజు,వార్డ్‌మెంబర్లు,సర్పంచులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులూ రాకుండా చూడాలి

- ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా

నవతెలంగాణ-పరిగి

తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లూ తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకో వాలని 135 ఎమ్ఎల్‌డీని పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రె టరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. మండల పరి ధిలోని రాఘవపూర్‌లోని 135 ఎమ్ఎల్‌డీని పంచాయ తీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ సి.నారాయ ణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఏయే గ్రామా లకు తాగునీరు అందిస్తున్నారన్న విషయాన్ని అధికారు లను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ చెన్నారెడ్డి, ఎస్ఈ ఆం జనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాబుశ్రీనివాస్, చల్మారెడ్డి, వెంకటరమణ, జెడ్పి సీఈఓ సుధీర్, డీపీఓ జయసుధ, డీఆర్‌డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

- షైన్ సంస్థ ఫౌండర్ డాక్టర్ పరమేశ్వరి
- గర్ల్స్ హైస్కూల్లో శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-శంషాబాద్

బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధతీసుకోవాలని షైన్ సం స్థ ఫౌండర్ డాక్టర్ పరమేశ్వరి అన్నారు. మల్టిసోర్స్ అండ్ సొసైటీ ఫర్ హెల్పింగ్ ఇంటెగ్రిటీ నెట్ వర్క్‌ఫర్ ఎంపవర్ మేంట్ (షైన్‌సంస్థ) శనివారం శంషాబాద్‌లోని జిల్లా పరి షత్ (బాలికల) ఉన్నత పాఠశాలలో డిగ్నిటీ కార్యక్రమంలో భాగంగా 500 మంది బాలికలకు సానిటరీ పాడ్స్ ఉచి తంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా షైన్ సంస్థ ఫౌండర్ డాక్టర్ పరమేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇండియాలో ప్రతి 7 నిమిషాలకు ఒక మహిళా సర్వికల్ కాన్సర్ బారిన పడు తుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. గ్రామీణ మహి ళలకు ఋతుస్రవంపై అవగాహన కోసం డిగ్నిటి డ్రైవ్ ప్రారంభించారన్నారు. ఋతుస్రవం ద్వారా వచ్చే సర్వికల్ కాన్సర్ నివారణ కోసం ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. ఇది పూర్తిగా ఎకో ఫ్రెండ్లీ ప్రోడక్ట్ అని తెలిపారు. బాలికలు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచిం చారు. సమస్యలేవైనా ఉంటే డాక్ట ర్లను సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిదన్నారు. ప్రిన్సిపల్ సువర్ణ మాట్లాడుతూ.. బాలికలు కౌమార దశలో నెలసరి ఆరోగ్య విషయాలు గురుంచి సిగ్గు విడవాల్సిన అవసరం లేదన్నా రు. డిగ్నిటీ డ్రైవ్ ద్వార షైన్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అబినందనీయమన్నారు. కార్యక్రమానికి ఆర్ధిక సహాయం అందిచిన మల్టీసోర్స్ సీఎస్ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమన, ఎ పాల్గొన్నారు..

బండి కృష్ణ ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు సిలివేరు రాజు

నవతెలంగాణ-మంచాల

కామ్రేడ్ బండి కృష్ణ ఆశయ సాధన కోసం పని చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గసభ్యులు సిలివేరు రాజు అన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో కామ్రేడ్ బండి కృష్ణ 3వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూ..కామ్రేడ్ కృష్ణ చిన్న నాటి నుండి ఎర్ర జెండా చేత బట్టి గ్రామంలో యువజన సంఘం నాయకుడిగా వార్డు సభ్యుడిగా విద్యా కమిటీ చైర్మెన్‌గా పార్టీకి, ప్రజలకు, విద్యార్థులకు అనేక సేవలు అందించారని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కామ్రేడ్ బండి కృష్ణ ఆశయ సాధన కు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, పార్టీ గ్రామశాఖ కార్యదర్శులు వెంకటేష్, మహేష్, మాజీ ఉపసర్పంచ్ బొట్టు జానీ, గీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి బి.సుధాకర్, నాయకులు జంగయ్య, వెంకటయ్య, అక్క లయ్య, యాదయ్య, రాజు, యు.లింగం, దినేష్, శ్రీకాంత్, కిరణ్, శేఖర్, సాయి, నిఖిల్ ఉన్నారు.

16న సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశం

- పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి అంజయ్య
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సీపీఐ(ఎం)పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-యాచారం

16న జరిగే సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి అంజయ్య శనివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఈ నెల 16న యాచారం మండల పరిధి లోని గున్‌గల్ ఎస్సార్ ఆంజనేయులు ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్య ర్థి ఎండి జహంగీర్ హాజర వుతున్నట్లు చెప్పారు. మం డల పరిధిలోని అన్ని గ్రామా ల నాయకులు, శాఖ కార్యద ర్శులు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ అన్ని రంగాల్లో విఫలమయ్యారని విమర్శించారు. మతం పేరుతో ఉన్మాదాన్ని పెంచి పోషిస్తున్నారని మండిప డ్డారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడిం చాలని ఆయన పిలుపునిచ్చారు.

రంజిత్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- ఇన్‌చార్జి ఎలిమేటి అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ -కందుకూరు

చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కృ షి చేయాలని కందుకూరు మండల ఇన్‌చార్జి ఎలమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కందు కూరు మండ ల కేంద్రంలో చేవెళ్ల పార్లమెంట్ స్థాయి సమావేశం కందు కూరు మండల జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో బూత్‌స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే ఎన్నిక ల్లో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలుపుతూ కాంగ్రెస్‌కే ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్, మాజీ గ్రంథా లయ చైర్మెన్ కప్పటి పాండురంగ రెడ్డి, వైస్ ఎంపీపీ శమంతా ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు అహ్మ ద్ బామ్, మాజీ ఎంపీటీసీలు సరికొండ పాండు, వట్నాల ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.